రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



మేడ్చల్ జిల్లా దుండిగల్-గండిమైసమ్మ మండలంలోని ప్రభుత్వ భూములను సందర్శించి పరిశీలించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 22, ప్రభాతవార్త**

దుండిగల్-గండిమైసమ్మ మండలంలోని ప్రభుత్వ భూములను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ భూములు సర్వేనెంబర్లు 453, 454గల ఆ స్థలాలను ఆయన సందర్శించి తనిఖీలు చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా నుంచి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఆ తరువాత గండిమైసమ్మ మండలంలోని ఎంఎల్ఆర్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గ్రుపు-1 పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. పరీక్షల నిర్వాహణ, ఏర్పాట్లను, అభ్యర్థుల రాకను ఆయన పరిశీలించారు.

# రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఘనంగ జరిగిన పూజలు, పాల్గొన్న జోగిని అనురాధ,భక్తుల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 22, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, మారుభోనం సమర్పించే కార్యక్రమం ఘనంగ జరిగింది. మంగళవారం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడసంఘం వారి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి మారుబోనం చేసి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దీనిలో జోగిని అనురాధ పాల్గొని పూజలు చేశారు. మారుబోనం ఊరేగింపు, బతుకమ్మ ఆటపాటలతో, ప్రత్యేక పూజా కార్యక్రమం ఆమె పాల్గొని ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యతంతో నింపారు. భక్తులకు, గౌడసంఘం వారి సభ్యులకు అమ్మవారి నుంచి ఆశీస్సులు ఆమె అందజేశారు. ఈ నెల 14,15, 16తేదీల్లో ఆలయ 7వ వార్షికోత్సవ పూజలు, అమ్మవారి కల్యాణం, బోనాలు, ప్రత్యేక పూజలు జరిగిన సంగతి తెలిసిందే.దీనిని పురస్కరించుకుని ఈ మంగళవారం రోజున శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మారుబోనం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తరువాత అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట గౌడ సంఘం సభ్యులతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# నేర పరిశోధనలో సిసి కెమేరాలు ఎంతో ఉపయోగం



మాట్లాడుతున్న సిఐ శ్రీనివాస్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** నేర పరిశోధన వేగంగా పూర్తి చేసేందుకు సీసీ కేమేరాలు ఎంతో ఉపయోగపడతాయని తాండూరు రూరల్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సీసీ కేమేరాల ఏర్పాటుపై మంగళవారం పెద్దేముల్ మండలం నాగులపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కో సీసీ కేమేరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకుసీసీ కేమేరాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. పటిష్టమైన సీసీ కేమేరాల రక్షణ వ్యవస్థ ఉండటంతో ప్రజల్లో భరోసా ఉంటుందని అన్నారు.దొంగతనాలు, నేరాలు, రొడ్డు ప్రమాదాలు, నిందితులను అరెస్టు చేయడంలో సీసీ కేమేరాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకుసీసీ కేమేరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.గ్రామాలలో సీసీ కేమేరాల ఏర్పాటుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరి, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం

**షాద్‌నగర్‌రూరల్, అక్టోంబర్ 22, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉయదం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు, సూచనలు, సలహాలు తెలియజేవచ్చునని ఆమె పేర్కొన్నారు. డిపో నెంబర్ 9959226287కు సంప్రదించి తమ సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా డిపో మేనేజర్ తెలిపారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



ఉద్దెమర్రి గ్రామానికి చెందిన బాధితులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 22, ప్రభాతవార్త**

ఉద్దెమర్రి గ్రామానికి చెందిన రజిని అనారోగ్యంతో ఉండి హాస్పిటల్‌లో చికిత్స పొంది నందున ఆసుపత్రి ఖర్చుల కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు కావటంతో ఆ చెక్కును మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి అందజేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామానికి చెందిన రజినికి ఆసుపత్రి ఆరోగ్య పరీక్షల ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్నందున ఆదుకోవటానికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి 42వేల రూపాయలు మంజూరు కావటంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి చెక్కును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి. మల్లేశ్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఎం.సంజీవ్‌యాదవ్, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



,గండిమైసమ్మ మండలంలో గ్రూపు-1మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న తదితరులు

# కలల సాకారం.. కళాశాలకు శ్రీకారం

**-భారీ మొత్తంలో విరాళాలు అందించిన దాతలు**
**-ఎమ్మెల్సీ కోదండరాం రాకతో ఉత్సాహం**
**-ఎమ్మెల్యే శంకర్ పట్టుదలతో ప్రభుత్వ కళాశాలకు మహర్దశ**
**-ఎమ్మెల్యే వీర్లపల్లి కృషికి సర్వత్రా ప్రశంసలు**



కళాశాల శంకుస్థాపనకు హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం

**షాద్‌నగర్ అక్టోబరు 22 ప్రభాతవార్త :**

సాధకులు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. సైనికులై దాతలు ప్రతి అడుగులు ముందుకు వేస్తారు.. అనుకున్న లక్ష్యానికి తీరం చూపిస్తారు.. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విషయంలో అదే జరిగింది. విరాళాల సేకరణ ద్వారా భవన నిర్మాణం చేపట్టాలనుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంకల్పం ఫలించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న విద్యార్థుల కల నిజం కానుంది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమిపూజ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే శంకర్ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. మరోవైపు దాతలు ముందుకు వచ్చి విరాళాలు లక్షల్లో అందిస్తున్నారు. ఒకసారి ఈ కళాశాల భవన నిర్మాణ కథలోకి వెళితే..

**ఇదీ చరిత్ర**

షాద్‌నగర్ పట్టణంలో 1969లో ప్రభత్వ జూనియర్ కళాశాల నిర్మాణం జరిగింది. అప్పటి పెద్దలు ఎస్.కె. రంగారావు, నాగిళ్ల గోపాల్‌గుప్త తదితరులు పట్టణానికి కళాశాల కావాలన్న సంకల్పంతో ముందడుగు వేసి ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళ్‌రావు ద్వారా కళాశాలను సాధించారు. అప్పటి వెంకటేశ్వర స్వామి ఆలయ పరిధిలో ఉన్న ఈ భూమిని కళాశాల నిర్మాణం కోసం కేటాయించారు. ప్రస్తుత ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించారు. అయితే కాలక్రమేనా ప్రైవేటు కళాశాలలు రావడం, ఈ కళాశాల కేవలం నిరుపేద విద్యార్థులకు పరిమితం కావడంతో పాలకులు దీనిని పట్టించుకోవడం మానేశారు. తరగతి గదులు శిథిలమై పోయి తాగునీరు, మరుగుదొడ్లు, మౌళిక సదుపాయాలు లేకుండా కళాశాల అస్తవ్యస్తంగా తయారయ్యింది. ఇక్కడే ఇక అసలు కథ మొదలైంది.

**చరిత్రలో నిలిచేలా**

కళాశాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే నిధుల కోసం చాలా సమయం పట్టే అవకాశం ఉండడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓ అడుగు ముందుకేసి రాజకీయాలకు అతీతంగా ప్రజల వద్ద విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టాలని తలపెట్టారు. ఈ క్రమంలో గత ఉపాధ్యాయ దినోత్సవం రోజున తొలి సమావేశం ఏర్పాటు చేయగా మొదటి రోజే పుర ప్రముఖులు, నాయకులు, పూర్వ విద్యార్థులు, మరెందరో ఇరవై ఐదు లక్షల రూపాయల విరాళాలు ప్రకటించారు. తాజాగా కళాశాల భవనానికి ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాంను పిలిచి శంకుస్థాపన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో చేపట్టారు. అంతే కాకుండా పూర్వ మాజీ ఎమ్మెల్యేలు బీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డితో పాటు సీపీఎం, బీఆర్ఎస్, బీజేపీ తదితర ప్రజా సంఘాల నాయకులను ఆహ్వానించి వారి ఆధ్వర్యంలోనే శంకుస్థాపన చేశారు. ఇన్నాళ్లు ఎవరూ చేయలేని గొప్ప పనిని ఎమ్మెల్యే శంకర్ ఈ పనిని సాధించినట్లు పలువురు ప్రశంసలతో ముంచెత్తారు.

**మరోమారు.. విరాళాల జోరు**

శంకుస్థాపన కార్యక్రమ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపుతో పలువురు వ్యాపారస్థులు, పూర్వ విద్యార్థులు, నాయకులు ముందుకు వచ్చి లక్షలాది రూపాయలను అందజేశారు. పెంజర్ల గ్రామానికి చెందిన యుగంధర్ రెడ్డి ఏకంగా 25 లక్షల రూపాయలను సభలో ప్రకటించారు. అదేవిధంగా సోమిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరు లక్షల చెక్కును అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఐదు లక్షలు, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి ఐదు లక్షలు, సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి ఐదు లక్షలు, దండు బ్రదర్స్ శరత్ చంద్ర బాబు, వాసు తమ తండ్రి జ్ఞాపకార్థం ఐదు లక్షలు, అదేవిధంగా గోరి బ్రదర్స్ నవాజ్ గోరి, ఖాదర్ గోరి ఒక లక్ష ఎనమిది వేల నగదు సభలో అందజేయడం విశేషం. అదేవిధంగా ఎమ్మెల్యే శంకర్ అనుచరుడు రాయికల్ శ్రీనివాస్ ఒక లక్ష రూపాయలు, ప్రభుత్వ వ్యాపారవేత్త పలబట్ల పాండు రంగయ్య కళాశాలకు ఆర్వో వాటర్ ప్లాంటును అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇక కళాశాల నిర్మాణంలో కంకర మొత్తం సరఫరా చేస్తానని మైనార్టీ నాయకుడు సంగెం ఇబ్రహీం ప్రకటించారు. మొత్తం ఎనమిది నుండి పది కోట్ల అంచనాలతో కళాశాలను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ప్రకటించడం విషేషం.

**ఈ కళాశాలలోనే చదివా - ఎమ్మెల్యే శంకర్**

షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాను ఇంటర్మీడియట్‌ను చదువుకున్నట్లు ఎమ్మెల్యే శంకర్ చెబుతున్నారు. ఎంతో పేదరికంలో పుట్టిన తాను గుడిసె నుండి బంగ్లా వరకు కష్టపడి ఎదిగానని, నిరుపేదల చదువుకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో వేరేగా చెప్పనక్కర్లేదని, ఇదే కళాశాలలో మాజీ ఎమ్మెల్యేలు బీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు, ప్రతాప్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు ఎందరో ఇంటర్మీడియట్ చదివారని గుర్తుచేశారు. తాను చదువుకున్న కళాశాలకు ఏదైనా ఒక ఎమ్మెల్యే హోదాలో మంచి చేయాలనే సంకల్పంతో తన మిత్ర బృందాల ద్వారా విరాళాలు సేకరించి కళాశాల కడుతున్నట్లు తెలిపారు. ఎంత కష్టమైనా, నష్టమైనా వెనకాడకుండా విరాళాలు వచ్చినా, రాకపోయినా కళాశాలను నిర్మించి తీరుతానని శంకర్ శపథం పలికారు.

# కొరియా పర్యటనలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**షాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు సౌత్ కొరియా సీయోల్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, మేయర్ విజయలక్ష్మిలు దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లోని హాన్ రివర్ బోర్డు డిప్యూటీ మేయర్ జో యంగ్ టీ, బోర్డు డైరెక్టర్లు యోఘుక్ కిమ్, పార్క్‌జిన్ యంగ్, యున్ సియోక్ హ్వాన్, యెరిమ్ లీ, హాన్ రివర్ మేనేజ్‌మెంట్ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. దక్షిణ కొరియా రాజధాని సియెల్ పునరుజ్జీవం చేసిన తర్వాత సియోల్ నగరం యొక్క రూపురేఖలు మారాయని, మూసి రివర్‌ని కూడా ప్రక్షాళన చేసి, హైదరాబాద్ మహానగరాన్ని సియోల్ నగరంగా అభివృద్ధి చేస్తామని మంత్రులు తెలిపారు.

# నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల ధర్మ సత్యగ్రహం

**బొంరాస్‌పేట్,అక్టోబర్22,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ పిలుపు మేరకు బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ధర్మ సత్యగ్రహ సమూహిక నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని మండల ప్రధానకార్యదర్శి బాకారం చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా 5డీఎలు,పిఆర్‌సీ నివేదిక పెండింగ్,ఈ కుబేర్‌లో పెండింగ్ ఉన్న అన్ని రకాల బిల్లుల సాధన కొరకు మొదటి దశలో నల్లబ్యాడ్జీలతో బధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాకారం మల్లయ్య,మండల అధ్యక్షులు వెంకటేష్,పిఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, యూటీఎఫ్ గౌరారం గోపాల్,ఇజాజ్ హైమద్,టీవివి నాయకులు రవీందర్‌గౌడ్,రాములు,తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

**-ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను విరమించుకొండి**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ఈనెల 25న జరిగే మాలలమహాపాదయాత్రను విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్‌రావు పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి డిసెంబర్ 1 వరకు మాలల మహాపాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలపాలని ఆయన కోరారు. భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు వెయ్యి కిలోమీటర్ల దూరం 16 జిల్లాలలో 45 నియోజకవర్గాలో ఈపాదయాత్ర కొనసాగుతుందని డిసెంబర్ 1న హైదరాబాద్ రవీంద్రభారతిలో ముగింపు సభ జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కమిటీని రద్దు చేయాలని, మాలల మీద మంద కృష్ణ విషం చిమ్మడం మానుకోవాలని నర్సింగ్‌రావు డిమాండ్ చేశారు.

# రెండోవ రోజు గ్రూప్-1 మెయిన్స్ ప్రశాంతం

**కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్ గౌతమ్‌కుమార్**



**మొయినాబాద్, అక్టొబర్ 22, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో ఉన్న గ్రూప్‌వన్ పరీక్షా ప్రశాంతంగా జరినట్లు మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు, రెండవ రోజు గ్రూప్1 మేన్స్ కే.జి రెడ్డి, కళశాల, సెంటర్ ఎ. సెంటర్ కోడ్ 31, సెంటర్ బి. సెంటర్ కోడ్ 32, జోగిన్‌పల్లి ఇంజనీరింగ్ కళశాల సెంటర్ కోడ్ 30,జె.బి. ఐ. ఈ. టి, సెంటర్ కోడ్ 29 సెంటర్‌లలో ప్రశాంతంగా పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు, రెండవ రోజు జెబిఐఈటి సెంటర్ కోడ్ 29 లో 984 మంది ఉండగా, అందులో హజరయినవారు 602 , పరీక్షకు గైరహజరు అయినవారు 382 గా తెలిపారు, సెంటర్ కోడ్ 30లో 816 మంది హజరు కావాలని కాని 464 మంది మాత్రమే హజరయ్యారాని, మిగితా 352 మంది హజరు కాలేదన్నారు, సెంటర్ కోడ్ 31, లో 600 మందికి 368 మంది హజరు కాగా 232 మంది హజరుకాలేదన్నారు, సెంటర్ కోడ్ 32 లో 600 మంది కి పరీక్ష ఉండగా 358 మంది హజరయినట్లు. మిగితా 242 మంది హజరుకాలేదన్నారు, అంతే కాకుండా ఎక్కడ పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోభస్తు, ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల్లో పరీక్ష రాస్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా నిర్వహించినట్లు తెలిపారు,

# దేశ సంక్షేమమే బిజెపి లక్ష్యం

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్**



కందనెల్లిలో సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

**పెద్దేముల్, అక్టొబరు 22, ప్రభాతవార్త:** దేశ సంక్షేమమే బిజేపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు యు. రమేష్ కుమార్‌అన్నారు. మంగళవారం మండలంలోని నాగులపల్లి, కందనెల్లి, పెద్దేముల్ గ్రామాలలో యు.రమేష్ అధ్వర్యంలో బిజేపి సభ్యత్వ నమోదుకార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా యు. రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా బిజేపి పార్టీ నరేంద్రమోడి అధ్వర్యంలో అవతరించిందని అన్నారు. మోడి పాలన నచ్చి దేశ ప్రజలందరు బిజేపి పార్టీలోకి స్వచ్చందంగా వచ్చి సభ్యత్వ నమోదు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.రాబోవు రోజుల్లో బిజేపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి క్రిష్ణ ముదిరాజ్, సభ్యత సహ ప్రముఖ్ బంటారం భద్రేశ్వర్, కార్యవర్గసభ్యుడు సందీప్, బిజేవైఎం ఉపాధ్యాక్షులు గొబ్బురు రమేష్, ఎస్సి మోర్చా ఉపాధ్యాక్షులుభూమే నర్సింహ, శంకర్ జి. శివ, రాఘవేందర్‌రెడ్డి, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో యుఎస్ఎఫ్ఐ నూతన కమిటి

**పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:**

పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యుఎస్ఎఫ్ఐ నూతన కమిటిని మంగళవారం ఎన్నుకున్నారు. యుఎస్ఎప్ఐ జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి సమక్షంలో మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్ అధ్వర్యంలో పెద్దేముల్ జూనియర్ కళాశాలలో నూతనకమిటిని ఎన్నుకున్నారు. కళాశాల యుఎస్ఎప్ఐ నూతన కమిటి అధ్యక్షుడిగా స్వరాజ్, ఉపాధ్యాక్షులుగా భాస్కర్, మహీళా అధ్యక్షురాలుగా స్రవంతి,ఉపాధ్యాక్షురాలుగా పూజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎప్ఐ నాయకులు శ్రీరామ్, విద్యార్థులు సంతోష్, కార్తీక్,సానియా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షుడిగా శ్రీను

**షాద్‌నగర్,అక్టోబరు 22 ప్రభాతవార్త, :** బహుజన సమాజ్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా సొంటె శ్రీను నియమితులయ్యారు. మంగళవారం బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ ఆధ్వర్యంలో సమావేశమైన నాయకులు సొంటె శ్రీనును షాద్‌నగర్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ మేరకు సొంటె శ్రీనుకు నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను విధిగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సొంటె శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్రహం లింకన్, జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కాటెపాగ మేష్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పి.లింగం, గుండేటి నర్సింలు, మణుగూరు రాంప్రసాద్ గౌడ్, గాదెపాక ఆశీర్వాదం, గాదెపాక మోజెస్, తుప్పరి కుమార్, ఎర్రోళ్ల కృష్ణ, దోమ హరికుమార్,శివగళ్ల ఆంజనేయులు, కొండేటి మహేందర్, కొండేటి శరత్, రాజు, మొగిలిగిద్ద జయప్రకాష్, దొడ్డి చందు తది తరులు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయస్వామి వార్షికోత్సవం



ఘణాపూర్‌లో శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న వ్యవస్థాపకులు మహేశ్‌గౌడ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ఘట్ కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ 14వ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక చైర్మన్-కాంగ్రెస్ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం నిర్మించి 14 సంవత్సరాలు గడిచిన సందర్భంగా అర్చకులు రాజేశ్వర్‌శర్మ మంత్రోచ్చారణాలతో స్వామికి అర్చన వార్షికోత్సవ పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, బోనకూర్తి అర్జున్, మాజీవార్డుసభ్యులు వేముల లక్ష్మయ్యగౌడ్, వేముల శ్రీనివాస్‌గౌడ్, చిలుగూరి భాస్కర్, నానావత్ సురేశ్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజుగౌడ్, నాయకులు వేముల పరమేశ్‌గౌడ్, వేముల రాజుగౌడ్, వేముల మణిశరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఒబిసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి..

**పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గణేష్‌సింగ్‌కు వినతి..**

**పంజగుట్ట, అక్టోబర్ 22 (ప్రభాతవార్త):** భారతదేశంలో ఓబీసీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్స హించాల్సి న అవసరం ఉందని ఓఫ్‌ఐసిసి సంఘసభ్యులు సోమవారం తాజ్‌క్రిష్ణ హక్టలల్‌లో ఓబీసీ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గణేష్ సింగ్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. సమావేశంలో ఆంధ్రకు చెందిన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా జీ లక్ష్మీ నారాయణ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మరో ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఓఫ్‌ఐసిసి ప్రయత్నాలను అభినందించారు. ఓబీసీ సమాఖ్య తరుపున వ్యాపారవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వీరు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సవాళ్ళు సమానమైన అవకాశాలను కల్పించడంలోనూ , వ్యాపారాలను అభివృద్ధి చేయడంలోనూ ఆటంకంగా ఉన్నాయన్నారు. సమస్యలు పరిక్షరించడంలో తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వ కొనుగోలుకు పారదర్శకమైన పోర్టల్‌గా జీఈఎం ఉన్నప్పటికీ ఓబీసీ యాజమాన్యంలోని వ్యాపారులు పరిమిత వపరులతో ప్రభుత్వ టెండర్లను సాధించడంలో కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ వ్యాపారవేత్తలకు కల్పించినప్రత్యేక రాయితీలు వీరికి కూడా కేటాయించాలని కోరారు. వీరికి రుణ ప్రాప్తి సమస్య ముఖ్యంగా ఉందన్నారు. రుణ మంజూరులో అధికారిక జాప్యాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. సమస్యలు పరిష్కరిస్తే ఓబీసీ వ్యాపారవేత్తలు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించగలుగుతారన్నారు. ఇది సమగ్ర అభివృద్ధికి దారితీస్తుందన్నారు. సమావేశంలో ఓఫ్‌ఐసిసి చైర్మన్ రామమోహన మనమాస, ప్రభాకర యాదవ్, జి.శ్రీధర్ తదితులున్నారు.

## విధి నిర్వాహణలో విద్యుత్ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలి

### -చార్మినార్ డిఈ ఎం.శ్రీ ధర్



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ డిఈ ఎం.శ్రీ ధర్, చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్, ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ ఠాకూర్ రాజేందర్ సింగ్

**చార్మినార్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** విధి నిర్వాహణలో విద్యుత్ ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలని టిజిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డివిజనల్ ఇంజనీరుఎం.శ్రీధర్ అన్నారు. చార్మినార్ సిబిడికి ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన వాహనాన్ని మంగళవారం డిఈ శ్రీ ధర్ చార్మినార్ సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్, ఫలక్‌నుమాసిబిడి ఎడిఈ ఠాకూర్ రాజేందర్ సింగ్‌లకు అందజేశారు. ఈ సంతర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది విధి నిర్వాహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అంద జేసిన వాహనం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు కోసం 1912 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్, ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ ఠాకూర్ రాజేందర్ సింగ్, సీనియర్ లైన్‌మెన్ జంగయ్యతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు

## ఓటిఎస్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి : జిఎం సాయిలక్ష్మి



**అత్తాపూర్ అక్టోబరు22, ప్రభాతవార్త :** మంచినీటి వినియోగదారుల కోసం జలమండలి నీటి బిల్లులో వన్‌టైం సెటిల్మెంట్ (ఓటిఎస్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ జిఎం సాయి లక్ష్మి కోరారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గోల్డెన్ హిట్స్‌లో డిజిఎం ఖాజా జోహార్, మేనేజర్ శ్రావ్య రెడ్డిలతో కలిసి జమండలి నీటి బిల్లులో ప్రవేశపెట్టిన వన్ టైం సెటిల్మెంట్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిఎం సాయిలక్ష్మి మాట్లాడుతూ...మంచినీటి వినియోగదారులు గత కొంతకాలంగా బిల్లులు చెల్లించిన వారికి పెనాల్టీలు ,వడ్డీ ఉన్నట్లయితే మాఫీ అవుతుందని వివరించారు. నీటి బిల్లులు చెల్లించి బోర్డు ఆర్థిక పరిపుష్టికే సహకరించాలని ఆమె కోరారు. మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జలమండలి బోర్డు ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందించి వినియోగదారులకు శుద్ధి నీటిని కొల్లాది రూపాయలు వెచ్చించి సరఫరా చేస్తుందన్నారు. వినియోగదారులు జలమండలి అధికారులు, సిబ్బందికి సహకరించి బిల్లులు చెల్లించాలని జిఎం సాయి లక్ష్మి కోరారు.

### నూతన ఉపకులపతి డా.రాజరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

**అత్తాపూరు 22, ప్రభాతవార్త :** శ్రీ కొండా లక్ష్మణ్ ఆర్టికల్చర్ యూనివర్సిటీ నూతన ఉప కులపతిగా నియమితులైన డాక్టర్ రాజరెడ్డిని ఆయన ఛాంబర్‌లో మంగళశారం నాన్ టీచింగ్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకెను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉద్యానవన విశ్వవిద్యాలయం నాన్ టిచింగ్ ప్రెసిడెంట్ పోతురాజు యాదయ్య, జనరల్ సెక్రటరీ చెంచు రామయ్య, కుమార్, రజినీకాంత్, శ్రావణ్, ముఖేష్, యుగంధర్, వెంకటేష్, బెంజమెన్, శ్రీకాంత్, రాజేశ్వరి, దుర్గా , అపర్ణ, అమీర్ భాయ్, వెంకట స్వామి, రామారావు, వెంకన్న, ఉన్నారు

### కార్యకర్తలని నాయకులుగా తీర్చిదిద్దే పార్టీ బిజెపి

#### -బిజెపి నేత బొక్క బాల్ రెడ్డి

**అత్తాపూరు అక్టోబరు22, ప్రభాతవార్త :** కార్యకర్తలని నాయకులుగా తీర్చిదిద్దే పార్టీ బిజెపి అన్ని రాజేంద్రనగర్ బిజెపి నేత బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గద్వాల్ టౌన్ లో జరిగిన బిజెపి సభ్యత్వ సమావేశంలో బొక్క బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు...కార్యకర్తల సంక్షేమం ప్రజల అభివృద్ధి ,హిందుత్వ కాపాడే ఉద్దేశంతో నిరంతరం శ్రమించే పార్టీ బిజెపి అని అన్నారు. మోడీ, అమిత్ షా ,డికె అరుణ వంటి నాయకులు విజన్‌తో పార్టీ ప్రపంచంలో అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా నంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. బిజెపి సభ్యత్వాన్ని ఉద్యమాల నిర్వహించి రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వాన్ని నమోదు చేయాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు ప్రజలకు మోడీ సంక్షేమ పథకాలను వివరించి వారికి పథకాలను చేరువేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వ తీసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షక్షులు, యువమోర్చా అధ్యక్షులు, బిజెపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

### పాతబస్తీలో ఘనంగా కొమరం భీమ్ జయంతి

**చార్మినార్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** కొమరం భీమ్ ఆశయాలకు అనుగుణంగా ఆదివాసులు పయనించాలని ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ అన్నారు. కొమరం భీమ్ 123వ జయంతి సందర్భంగా మంగళవారం పాతబస్తీ ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ రోడ్‌లోని కొమరం భీమ్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు ఆయనతో పాటు పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే పనిచేస్తోంది: జర్నలిస్టు నాయకులు



టీయూడబ్ల్యూజే సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త** తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే(హెచ్143)పనిచేస్తుందని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిదులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టీయూడబ్ల్యూజేదేని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజక వర్గ పరిధిలోని చందానగర్ పీజేఆర్‌స్టేడియంలో నిర్వహించారు. ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్‌సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేశ్‌సాగర్‌లు హజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టీయూడబ్ల్యూజేదేని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుఅనంతరం మీడియా అకాడమి ఛైర్మన్‌గా బాద్యతలు చేపట్టిన అల్లం నారాయణ సారధ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషిచేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యూజేదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులను సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిదులను రాబట్టాలని వారికి సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్ధాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టీయూడబ్ల్యూజే అందుకు అనుగుణంగా నియోజక వర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్‌లోని సర్వేనంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. దీంతో పాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వేనంబర్ 152లోని మరో ఒక ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం కేటాయించాలని టీయూడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతిపత్రాన్ని సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సాకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజేలో చేరిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) సీనియర్ జర్నలిస్టులు శేరిలింగంపల్లిలో సీనియర్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు)నాయకులు కొందరు టీయూడబ్ల్యూజే (హెచ్-143)లో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ అధ్యక్షులు కే.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి ఆశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు మల్లేశ్ తదితరులు టీయూడబ్ల్యూజే (హెచ్-143)లో చేరారు. ఈ సందర్బంగా కొత్తగా యూనియన్‌లో చేరిన వారిని శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. అనంతరం ఇటీవల ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులకు గురైన మాభూమి, నీలగిరి వార్త రిపోర్టర్ లక్ష్మణ్‌రావుకు శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్‌రెడ్డి, టెంజు సలహాదారులు రవీందర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, సురేశ్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షులు పి.సాగర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కే.కిశోర్‌కుమార్, ప్రధాన సలహాదారులు ఎం.ఎం. బేగ్, మారుతికుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేశ్, రాజేశ్ గౌడ్, మల్లేశ్‌గౌడ్, అనిల్‌కుమార్, రాజేశ్‌లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతీశ్‌కుమార్, కృష్ణసాగర్, రాజుసాగర్, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, రామస్వామి, లక్ష్మణ్‌రావు, సత్యం, ఆనంద్‌గౌడ్, షర్ఫుద్దీన్, శశిధర్‌శాస్త్రీ, సురేశ్, మహేశ్, శివకుమార్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్‌కుమార్, కృష్ణ, శైలజ, మల్లేశ్, మూర్తి, దేవేందర్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యం

**- మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్**

**నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నామని చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 5.వ, వార్డులో కౌన్సిలర్ బి.మీనా ముత్యాలుతో కలిసి రూ.50.లక్షలతో నిర్మిస్తున్న నూతన సిసిరోడ్డు పనులను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ మున్సిపల్ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపించామన్నారు. మౌలిక వసతులైన మంచినీరు, వీధి దీపాలు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, స్మశాన వాటికలు, పార్కులు, ఓపెన్‌జిమ్‌లు, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కమ్యూనిటీహాళ్ల ఇలా అన్నింటిని పూర్తి చేశామన్నారు. ఇంకా ఎక్కడైనా కొత్త రోడ్లు అవసరం ఉంటే వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని, ప్రజలు ఏ సమస్యను ఎదుర్కొంటున్నా నేరుగా నా దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రజలకు వేగంగా సేవ చేసే అవకాశం రాజకీయంలోనే లభిస్తుందని, గత మూడు దశాబ్దాల నుంచి రాజకీయంలో ఉంటూ సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా నా బాధ్యతలను సవ్యంగా నిర్వహిస్తూ వస్తున్నానని కస్తూరి నరేందర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. అలాగే 18.వ, వార్డులోని శివనగర్ కాలనీలో రూ.42.లక్షలతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను కౌన్సిలర్ పురుషోత్తంతో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, నాయకులు కిరణ్, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.



సిసిరోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్ నరేందర్ ముదిరాజ్.

## ఎస్ఆర్ శంకరన్ జీవితం భావితరాలకు ఆదర్శం : రామస్వామియాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త** దళితుల హక్కుల సాధన, వెట్టిచాకిరీ నిర్మూలన, బొగ్గుగనులను జాతీయం చేయటంలోనూ కీలకపాత్ర పోషించిన ఎస్ఆర్ శంకరన్ జీవితం భావితరాలకు ఆదర్శనీయమని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ఉన్న భవిత సెంటర్‌లో ఎస్ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ జిల్ మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన తాడిబోయిన రామస్వామియాదవ్ భవిత సెంటర్‌లో ఉన్న విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, స్టడీ మెటీరియల్స్, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, ఎరేజర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎస్ఆర్ శంకరన్‌గా ప్రసిద్దిచెందిన సిరిగలత్తూర్ రామనాధన్ శంకరన్ తమిళనాడులోని తంజావూరు జిల్లా సరిగలత్తూరు గ్రామంలో జన్మించి మద్రాస్ లయోలా కళాశాలలో బికాం చదివి, మధురై లోని కళాశాలలో కొంతకాలం కామర్స్ లెక్చరర్‌గా పనిచేశారని తెలిపారు. ఎస్ఆర్ శంకరన్ 1957 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి, నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా, సాంఘీఖ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పలు హోదల్లో పనిచేశారన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శిగా, ముఖ్యకార్యదర్శిగా కూడా పనిచేసిన శంకరన్ కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన పద్మభూషన్‌ను తిరస్కరించారని, దళితులు, పేదల కోసం అంకితబావంతో పనిచేశారని గుర్తుచేశారు. ఎస్ఆర్ శంకరన్ చేసిన సేవలు అందరికీ ఆదర్శమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ అద్యాపకురాలు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణీ సాంబశివరావు, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, బాలన్న, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట లో ఫుట్‌ఫాత్ ఆక్రమణలు తొలగించిన అధికారులు

**బేగంపేట అక్టోబరు 23, ప్రభాతవార్త** ఫుట్‌ఫాత్‌లు ఆక్రమించి ట్రాఫిక్ కు అంతరాయం కల్పించే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్, అడిషినల్ కమీషనర్ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ రాహుల్ హెగ్డే పర్యవేక్షణలో మంగళవారం నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు, బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి సుస్మిత మారేడుపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జె.భాస్కర్, ఎస్సై ఆనంద్‌కుమార్, శివరాజ్, ఆర్ఎస్సై అశోక్‌రెడ్డి తదితరులతో కల్సి మంగళవారం బేగంపేట ఎయిర్ లైన్స్ కాలనీ నుంచి కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి వరకు ఉన్న ఫుట్ ఫాత్ ఆక్రమణలను తొలగించారు. అలాగే ప్రధాన రోడ్డులో శ్యాంలాల్ బిల్డింగ్ వద్ద ఓ పాన్‌షాప్ ముందు ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్బంగా నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు మాట్లాడుతూ రోడ్డు పక్కన వ్యాపారాలు సాగించే వారు రోడ్డును ఆక్రమించవద్దన్నారు. అలా చేస్తే ప్రధాన రోడ్డుపై వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. దీంతో తరచూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు. బేగంపేట ప్రధాన రోడ్డులో ఎక్కడైనా రోడ్డు, ఫుట్‌ఫాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే అలాంటి వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.



బేగంపేట లో రోడ్డు ఆక్రమణలు తొలగింపజేస్తున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజు, డీసీ సమ్మయ్య, టౌన్‌ప్లానింగ్ అధికారి సుస్మిత తదితరులు.

## గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### -మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**చిక్కడపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి తమ చిత్తశుద్దిని చాటుకోవాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. లేనిపక్షంలో అన్ని సంఘాలను కలుపుకుని ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 'తెలంగాణలో పదేండ్ల ప్రయాణం ఆల్బమ్'ను మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ టాడీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లం కొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వి.వెంకటనర్సయ్య, గ్రేటర్ కన్వీనర్ ఎం.కృష్ణస్వామి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గీత కార్మికుల సమస్యలను అన్ని పరిష్కరించడం జరిగిందని, సర్వాయిపాపన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టడానికి నిర్ణయించి జీవోజారీ చేశామన్నారు.



ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తా

**-చిక్కడపల్లి నూతన సిఐ రాజు నాయక్ సీతయ్య**

**చిక్కడపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన బి.రాజు నాయక్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఏరుకొండ సీతయ్య ఎస్‌బి విభాగానికి బదిలీ అయ్యారు. కాగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఇన్‌స్పెక్టర్ పోస్టులో ఆయన స్థానంలో అదనపు సిపి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బానోతు రాజునాయక్‌ను నియమిస్తూ నగర పోలీసుకమిషనర్ సివి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2009 బ్యాచ్ కింద చెందిన రాజు నాయక్ మొదట ఎస్ఐగా నారాయణగూడ, మలక్‌పేట, చిలకలగూడ, అనంతరం ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతిపై సైఫాబాద్ డిఐగా, నాంపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా, సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సులో కొంత కాలం పనిచేసిన అనంతరం మల్టీజోన్ కింద రాచకొండ కమీషనరేట్ పరిధిలోని కుషాయిగూడ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజునాయక్ 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాధితులకు ఎలాంటి సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరించడానికి శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఎటువంటి సమస్యలున్నా వాటి పరిష్కారం కకోసం నేరుగా కలువవచ్చని, ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణాన్ని కల్పిస్తానన్నారు. నేరాల అదుపునకు నిఘాను మరింత పెంచడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తానన్నారు. అసాంఘిక శక్తులపైన పోలీసులు ఉక్కుపాదం మోపుతానన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత వేగవంతంగా కృషి చేస్తానని అన్నారు. ఈ రకంగా ప్రజలందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగ్గా పనిచేస్తానన్నారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా తనవంతు కృషి చేస్తాన ని, ప్రజలు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలన్నారు.

**గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనకు నియంత్రించకపోవడంవల్లే సిఐ బదిలీ?**

కాగా ఇప్పటివరకు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఏరుకొండ సీతయ్య బదిలీ వెనుక గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలే కారణమని తెలిసింది. ముఖ్యంగా విద్యార్థుల ధర్నాలు, ఆందోళనలకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో చిక్కడపల్లి సిఐగా విధులు నిర్వహించిన ఏరుకొండ సీతయ్య గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనను సరైన పద్దతి నియంత్రించడం, శాంతిభద్రతలను పరిరక్షించడంలో విఫలమయ్యారని ఆరోపణలతో ఎస్‌బికి బదిలీ అయినట్లు తెలిసింది.

# నా కొడుక్కి అన్యాయం జరిగింది

**-తాపీమేస్త్రీ హత్యకేసును సమగ్ర విచారణ జరపాలి**
**-రేణుబాబు హత్యకేసులో దాగి ఉన్న మిస్టరీ ?**
**-న్యాయం చేయాలని సైబరాబాదు పోలీస్ కమిషనర్‌కు తల్లి వినతి**
**-ఇతరులపైనా చర్యలు తీసుకోవాలి**



**అత్తాపూర్ అక్టోబరు22, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన తాపిమేస్త్రి హత్య కేసులో సమగ్ర విచారణ జరపకుండా పోలీసులు తన కుమారుడిని ఒక్కడినే జైలుకు పంపారని ఓ తల్లి కన్నీటి పర్యాంతమైంది. ఐదు మంది స్నేహితుల పాత్ర ఉన్న హత్యకేసులో తన కుమారుడిని బెదిరించడంతో పాటు డబ్బు ఆశ చూపి బలి చేశారని ఆమె ఆరోపించింది. మొదట ఆ దారుణానికి కుమారుడు ఒడిగట్టినట్లు భావించిన తానుకూడా కన్న కొడుకు ముఖం చూడడానికి ఇష్టపడలేదని, తాజాగా స్థానికుల ద్వారా నేరం చేసింది. తన కుమారుడు కాదని గ్రహించి, మిలాకత్‌లో జైల్లో కుమారున్ని కలిసి జరిగిన మోసాన్ని తెలుసుకుని న్యాయం చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను కలిసి వినతి చేసినట్లు వెల్లడించారు. మంగళవారం రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని తల్లి జయశ్రీ ప్రభాతవార్తతో మాట్లాడారు...తన భర్త చనిపోవడంతో ఉన్న ఒక్క కుమారుడు సాయి వర్షిత్‌తో కలిసి కిస్మిత్‌పూర్ వీకర్ సెక్షన్ కాలనీలో నివాసం ఉంటున్నట్లు తెలిపింది. తన కుమారుడు మానసికరుగ్మతతో బాధపడుతుంటాడని, ఆసుపత్రులలో చూపించడంతో పాటు కొంత కాలం మానసిక రోగుల పునరావసం కేంద్రంలో చేర్పించానని చెప్పింది. కాగా ఈ ఏడాది జూలై31వ తేదీ అర్ధరాత్రి జరిగిన తాపి మేస్త్రీ రేణుబాబు హత్య కేసులో విచారణలో భాగంగా తన కుమారున్ని ఆగస్టు 1వ తేదీ ఉదయం రాజేంద్రనగర్ పోలీసులు తీసుకువెళ్లారని తెలిపింది. అయితే కాళిమందిర్ ప్రాంతంలో నివాసం ఉండే కృష్ణ తన కుమారుడి పూర్వపు క్లాస్‌మెంట్ కాగా, అతని స్నేహితులు విశాల్, మహేందర్ ,సోను, సందీప్‌లలో హత్యకు గురైన తాపిమేస్త్రి రేణుబాబు భార్యతో ఉన్న అక్రమ సంబంధం కారణంగా పథకం ప్రకారం రేణుబాబును హత్య చేసి ఉంటారని ఆమె ఆరోపించారు. ఎప్పుడు తన యాక్టివా వాహనంపై బయటకు వెళ్లి సాయి వర్షిత్ నీ హత్య జరిగిన రోజు స్నేహితులు వారి ద్విచక్ర వాహనం తీసుకువెళ్లారని, అర్ధరాత్రి తారువాత ఇంటి వద్ద దింపి వెళ్లినట్లు జయశ్రీ చెప్పారు. అయితే హత్యకేసు విచారణ చేపట్టిన రాజేంద్రనగర్ పోలీసులు తన కుమారుడిని అరెస్టు చేసి, మిగతా వారిపై సమగ్ర విచారణ జరుపకుండా ఏకపక్షంగా రిమాండ్‌కు తరలించారన్నారు. హత్య కేసులో తన కుమారుడి పాత్ర ఏమిలేదని, మృతుడితో కనీస ముఖ పరిచయం కూడా లేదని జైల్లో ఉన్న సాయి వర్షిత్‌ను ములాకత్‌లో కలసిన తనకు తెలిపాడన్నారు. పోలీస్ స్టేషన్‌కు తనతో పాటు పోలీసులు తీసుకువచ్చిన కృష్ణ అతని స్నేహితులు మాయ మాటలతో తనకు రూ.50 లక్షలు ఇస్తామని, వెంటనే బయటకు తీసుకువస్తామని చెప్పారని, పోలీసులతో హత్య చేసినట్లు ఒప్పుకోవాలని బెదించారని మోసపోయి జైల్లో ఉన్న తన కుమారుడు చెప్పినట్లు జయశ్రీ వివరించింది. హత్య జరిగిన రోజు నిందితులతో కలిసి ఉండడం తన కుమారుడు చేసిన తప్పు అయినప్పుటికి అతడి ఒక్కడిపైనే పూర్తి హత్య నేరం మోపడం వెనుక ఉన్న మిస్టరీ ఏమిటని ప్రశ్నించారు. సమగ్ర విచారణ జరుపకుండా అగమేఘాలపై రిమాండ్ చేయడంతోనే పోలీసులు కావాలనే తన కుమారుడిని ఈ కేసులో ఇరికించారని లేని పక్షంలో మిగతవారిపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని బోరున విలపిస్తూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా తాపీమేస్త్రీ రేణుబాబా హత్య కేసు సమగ్ర విచారణ చేపట్టి నిందుతులందరిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాజేంద్రనగర్ డివిజన్ డిసిపి, రాజేంద్రనగర్ ఎసిపి ప్రత్యేక చొరవ తీసుకుని న్యాయం చేయాలని ఆమె కోరారు.

## జనహృదయ నేత నాయిని

**చిక్కడపల్లి అక్టోబరు 22 ప్రభాతవార్త:** పేద ప్రజల ఆశాజ్యోతి, కార్మిక నేత, తెలంగాణ తొలి హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ రాష్ట్రనేత, విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బాగ్ లింగంపల్లిలోని లంబాడితండలో రాష్ట్ర తొలి హోంమంత్రి నాయిని నర్సిహారెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. రామ్ నగర్, అడిక్‌మెట్, గాంధీనగర్, ముషీరాబాద్, బోలక్‌పూర్, కవాడీగూడ డివిజన్‌లలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విఎస్ఆర్‌తో పాటు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సమతారెడ్డి, నాయిని దేవేందర్‌రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. అందరి హృదయాలను చూరగొన్న గొప్ప నేత నాయిని అని అన్నారు. పేదలకు నేనున్నాను... ముందుండి ఆదుకున్న నేత నాయిని అని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం, సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ అధ్యక్షురాలు సమతారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నేతలు ఎంఎన్.శ్రీనివాస్‌రావు, ముఠాజై సింహా, సిరిగిరి శ్యామ్, రేషం మల్లేష్, నేతా శ్రీనివాస్ కల్వ గోపి, పి.రోహిత్‌కుమార్, మల్లేష్, సత్తి, సిరిగిరి కిరణ్, కార్తీక్ యాదవ్, సిద్దిక్, సత్యనారాయణ, వెంకటేశ్, అరుణ్, రాజేశ్, పాండు, సోను, సాయి, అజ్జు, లీలాదేవి, సంపూర్ణ, తులసి, కల్పన, సాలమ్మ, తిరుమల, రేఖ, అనూరాధ పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.శ్రీనివాస్



శ్రీనివాస్, పరుశురాములుకు నియామకపత్రం అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** బిసి సంక్షేమసంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.శ్రీనివాస్, రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా మేకల పరుషురాములు నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ విద్యానగర్‌లోని బిసిభవన్‌లో సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య వారిని నియామకపత్రాలు అందజేశారు. పార్లమెంట్‌లో బిసిబిల్లు, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని వారికి కృష్ణయ్య సూచించారు. ఈసందర్భంగా తమపై నమ్మకంతో ఈబాధ్యతలు అప్పజెప్పినందుకు ఆర్.కృష్ణయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేయాలి



మంత్రికి వినతి ప త్రాన్ని అందజేస్తున్న జెఏసి ప్రతినిధి బృందం

**సైఫాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ రద్దు, 010 ద్వారా వేతనాల కోసం వైద్య విధాన పరిషత్ జెఎసి బృందం మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా వినతి పత్రాన్ని సమర్పించింది. వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ సమక్షంలో జెఎసి ఛైర్మన్ డాక్టర్ వినయ్‌కుమార్, కన్వీనర్ పాండు, మరియమ్మ, సత్యనారాయణరెడ్డి, వీరేశం బాబు తదితరులు కలిసి మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి మాట్లాడుతూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

### నాచారంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం అధికారులతో పర్యటించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్



జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్ కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** నాచారం ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించారు. త్వరలో సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం ఇన్స్‌పెక్టర్ రుద్వీర్‌కుమార్, డీసీ జగన్, ఈఈ నాగేందర్, నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, కట్టబుచ్చన్న గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రశేఖర్, బాల్‌రెడ్డి, లడ్డు, శివ, ఆంజనేయులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కూన శ్రీశైలంగౌడ్

**నిజాంపేట్, అక్టోబర్ 22, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు కార్పొరేటర్లు ఆయనని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వారికి హామి ఇచ్చారు. అనంతరం పలు శుభకార్యాలకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.


వ్యవసాయ కమిషన్ సభ్యులు భవానిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## వ్యవసాయ కమిషన్ సభ్యుడు భవానిరెడ్డికి సన్మానం

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 22,ప్రభాతవార్త :** తెలంగాణ వ్యవసాయ, సహకార కమిషన్ సభ్యులుగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మరికంటి భవానిరెడ్డిని సీనియర్ నాయకులు సొప్పదండి చంద్ర శేఖర్ మంగళవారం హైదారాబాద్‌లోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. భవానిరెడ్డిని వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమించిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చెలుకలపల్లి గ్రామస్థులను ఇతర ప్రాంతాలకు తరలించి

## ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి


దీక్ష చేపట్టిన గ్రామస్తులకు సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

**చిన్నకోడూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** అంతగిరిలో నిర్మించిన అన్నపూర్ణ రిజర్వాయర్ నిండిపోయి మండల పరిధిలోని చెలకపల్లి గ్రామం లోకి నీరు రావడంతో దారి లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదర్కొవాల్సి వస్తుందని.. పిల్లలు చదువుకోవడానికి పాఠశాల సైతం లేదని గ్రామస్తులు మూడు రోజుల నుంచి దీక్ష చేస్తున్నారు. గ్రామంలోకి నీరు రావడంతో పడ రాని పాట్లు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు చేపట్టిన దీక్షకు బిజెపి మండల అధికార ప్రతినిధి ఎనుగుల సాయికిరణ్ మంగళవారం సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. బ్లాస్టింగ్ లో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు చదువుకోవడానికి పాఠశాల లేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామంలోకి అంబులెన్స్ సైతం రావడానికి దారిలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామాన్ని ఇక్కడి నుంచి తీసివేసి ఇతర ప్రాంతంలో నివాసాలు ఏర్పరచా లన్నారు. వెంటనే బాధితులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ


పేరెంట్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** మిరుదొడ్డి ప్రాథమిక పాఠశాల లో రూమ్ టూ రీడ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పేరెంట్ క్యాలెండర్ ను సెక్టోరియల్ ఆఫీసర్ బేతి భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు, రూమ్ టూ రీడ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ మధు, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి : సిఐ


విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ మహేందర్‌రెడ్డి

**మర్కుక్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):** పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, చట్టాలను గౌరవించాలని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మర్కుక్‌లోని మోడల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు పోలీసుల విధుల గురించి, పోలీస్ స్టేషన్ ఫంక్షన్, స్టేషన్‌హౌజ్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్, పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి, నూతన చట్టాల గురించి, టెక్నాలజీ మిన్ను రెస్ట్ రూమ్, ఓపెన్ జిమ్, కంప్యూటర్ సెక్షన్, విపి లాంచ్‌లపై అవగాహన కల్పించారు. అనంతరం సిఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లవేళలా విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎస్ఐ దామోదర్, జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్, గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓట్లను నమోదు చేసుకోండి : ఎమ్మెల్సీ అభ్యర్థుల వినతి

**రామచంద్రాపురం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** డిగ్రీ పూర్తి చేసిన, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారు ఎమ్మెల్సీ ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థులు కె.అనంతరెడ్డి, పి.రాఘవేంద్ర రెడ్డి సూచించారు. మంగళవారం రామచంద్రాపురంలోని స్కాలర్స్ స్కూల్ లో ప్రైవేటు విద్యాసంస్థల యజమానులతో సమావేశం నిర్వహించారు. రాబోయే కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు పెద్ద సంఖ్యలో ఓటరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, పటాన్‌చెరు అధ్యక్షులు సాయితేజ, కోశాధికారి పి రాఘవేందర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విలియమ్స్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాకు ఫర్నిచర్ అందజేత

**చేగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త:** మానవ సేవే మాధవ సేవ అని భావించి పల్లె దవాఖానాకు ఫర్నీచర్ అందజేశానని ప్రముఖ సంఘ సేవ కులు అయిత పరంజ్యోతి తెలిపారు. మంగళవారం చేగుంటలోని పల్లె దవాఖానాకు పరంజ్యోతి ఫర్నీచర్ అందజేశారు. డాక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వ ర్యంలో ఒక టేబుల్, 12 కుర్చీలు పల్లె దవాఖానాకు పరంజ్యోతి అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరూ అన్ని సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నారు. పల్లె దవాఖానాకు ఎక్కువ శాతం పేద కుటుంబాల వారు వస్తారని ఈ కార్యక్రమం చేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి రోజు ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ రాజేష్, సీహెచ్‌వో కిషన్, సంపతి, ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్లు నాగమణి, షేక్ అమ్మ, జూకంటి రాజు, సంద్రుగు రాములు, దాసోది రాజు శెట్టి, సోమ వెంకటి, దుర్గి శివరాజ్, టి. గణేష్, తలారి నల్ల పోచయ్య, కటిక శ్రీనివాస్, పులమైన రఘు, రాములు, సిద్ధిరాములు ,హరి, అంజం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు.సిద్దిపేట రూరల్ మండల పరిధి లోని చిన్నగుండవెల్లి, బుస్సాపూర్, ఇరుకోడ్, తోర్నాల గ్రామాలలో మంగళవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధైర్యపడొ ద్దని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరికి ఫోన్‌లో విన్నవించారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. త్వరలో ఇందిరమ్మ కమిటీలను పూర్తిచేసి గూడులేని ప్రతి పేదవాడికి గూడు నిర్మిం చుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ. ఎస్సీ,ఎస్టీలకు రూ.6 లక్షలు ఇతరులకు రూ. 5లక్షల ఆర్థిక సహా యం అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో మురళీధర్, పార్టీ నాయ కులు పూజల గోపికృష్ణ, లక్ష్మీ, మంద పాండు, కలీం, మిద్దె రవి, సాంబమూర్తి, మహిపాల్‌రెడ్డి, మహేందర్, సదాశివరెడ్డి, అంజిరెడ్డి, రాములు, కనకయ్య.జనార్దన్‌రెడ్డి, రాజ్ మహ్మమద్, వనజ, నవీన్, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

తపస్ జిల్లా అధ్యక్షుడు రఘువర్దన్‌రెడ్డి


బందారం పాఠశాలలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

**కొండపాక, అక్టోబరు 22, ప్రభాతవార్త**

ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించి, పిఆర్‌సి ప్రకటించాలని తపస్ జిల్లా అధ్య క్షుడు రఘువర్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహి స్తున్న దర్మాగ్రహ దీక్షలో భాగంగా మండల అధ్య క్షుడు బుచ్చిరెడ్డితో కలిసి నిరసన కార్యక్రమం చేప ట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని కోరారు.నిత్యావసర ధరలకు అనుగుణం గా ప్రతి 6 నెలలకు ఒకసారి పెంచాల్సిన కరువు భత్యాన్ని రెండున్నర సంవత్సరాల నుండి ప్రభు త్వం చెల్లించక ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఈనెల 28న తహసీల్దార్ లకు వినతి పత్రాలను అందిస్తామన్నారు. నవంబర్ 5న జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు ఆయన ప్రకటించారు. ఈనెల 26న నిర్వ హించే క్యాబినెట్ సమావేశంలో డిఎ, పిఆర్‌సిలపై స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సిరెడ్డి, రాష్ట్రబాధ్యులు మహేందర్‌రెడ్డి తిమ్మారెడ్డి పల్లిలో, కొండపాకలో నిర్వహించిన నిరసన కార్య క్రమాల్లో పాల్గొన్నారు. బందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో వంగ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో హెచ్ఎ రామ చంద్రం, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, భాగ్యలక్ష్మి, బాలకనకయ్య, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## మల్లన్నసాగర్ నిర్వాసితులను ఆదుకోవాలి

-ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త):** మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు గత ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారానికి డబుల్ నష్టపరిహారం కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఇవ్వాలని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు ఎకరానికి రూ.6 లక్షలు ఇచ్చారని, ఇప్పుడున్న ప్రభుత్వం చేతనైతే రూ.12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరా బాద్‌లోని ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌ల పేర్లుచెప్పి మూసీ నది పరివాహక ప్రాంతం లో ఉన్న పేదల కూలగొట్టడం సరైందికాదని విమర్శించారు. హైడ్రా పేరుతో ఇండ్లను కూలుస్తున్న బాధితులకు మల్లన్నసాగర్ తరహాలో ప్యాకేజీలు ఇవ్వా లన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితుల కోసం గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉన్నా, నలుగురు అక్కచెల్లెల్లు ఉన్నా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.7.50 లక్షల ప్యాకేజీ ఇచ్చారన్నారు. ఎవరైతే సొంతంగా ఇల్లు నిర్మించుకుంటారో వారికి ప్రభుత్వం రూ.5 లక్షలు కేటాయించిందన్నారు. గజ్వేల్ పట్టణం నడిబొడ్డున అత్యాధునిక అన్ని వసతులతో కూడిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీని నిర్మాణం చేసిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు భూనిర్వాసితు లకు ఇచ్చిన హామీ ఎటుపోయిందన్నారు. రేవంత్ ఇచ్చిన మాట ప్రకారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికీ మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజల పక్షాన ఉంటుందని, ప్రభుత్వం వారికి అండగా ఉండకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యువజన అధ్యక్షుడు స్వామిచారి, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, నాయకులు మల్లేశం, అహ్మద్, కరీం, జోడు ప్రకాష్, దాకని బిక్షపతి, కనకరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

## రేవంత్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం

-గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్

**గజ్వేల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):** గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగిందని, పాఠశాలల్లో కనీస సౌక ర్యాలు, ఉపాధ్యాయ నియామకాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కంకణం కట్టుకొని డిఎస్సీ నిర్వహించి ఆలస్యం చేయకుండా నియామకాలు చేపట్టారన్నారు. 25 ఎకరాల స్థలంలో సకల హంగులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను బడుగు బలహీన వర్గాల పిల్లల చదువులకై నాణ్యమైన విద్యతో పాటు క్రీడ నైపుణ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో గ్రూప్స్ పరీక్షలు ఎప్పుడు సరిగా నిర్వహించలేకపోయారని, పేపర్ లీకేజ్ చేయడం, కోర్టుల్లో కేసులు వేయించి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధి కోసం ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్, గుంటుకు శ్రీనివాస్, బాలాగౌడ్, ప్రభాకర్, దప్పు గణేష్, శ్రావణ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు, డిఎలను వెంటనే విడుదల చేయాలి

**వెల్దుర్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల వ్యాప్తంగా తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను, డీఏలను విడుదల చేయాలని, 2023 జూలై నుండి రావాల్సిన పీఆర్సీని ప్రకటించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తపస్ సంఘం నాయకులు రంగారెడ్డి, మాసాయి పేట తపస్ అధ్యక్షులు భద్రయ్య, కార్యదర్శిలు ఝాన్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కానుకుంట రోడ్డు అధ్వాన్నం

ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులతో ప్రారంభించినా పూర్తి కాని నిర్మాణ పనులు

ప్రమాదాలకు నిలయంగా మారుతున్న రోడ్డు


కానుకంట రోడ్డు

**గుమ్మడిదల, అక్టోబరు 22 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కానుకుంట రోడ్డు సమస్య సంవత్సరాల తరబడి కొనసాగుతూనే వస్తుంది. మండల పరిధిలోని అనంతారం, చానుకుంట ఇతర మండలాల్లోని గ్రామాలు, జిల్లాలకు అనుబంధంగా ఉండటం.. నిత్యం ఈ రోడ్డు మార్గంలో వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తుంటారు. 8 కిలో మీటర్లు ఉన్న ఈ రోడ్డు కేవలం 12 ఫీట్ల విస్తీర్ణం ఉండడం, అడుగడుగునా గుంతలు ఉండటంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. కాగా ఈ రోడ్డు విస్తీర్ణం పెంచాలని కోరుతూ కానుకుంట గ్రామ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ సమస్యలను వివరిస్తున్నారు.అయినప్పటికీ సమస్య మాత్రం పరి ష్కారంకాలేదు. గత సంవత్సరం ప్రభుత్వం నుండి మంజూరైన 1 కోటి 50 లక్షల రూపాయలతోపాటు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి 7 కోట్ల 50 లక్షల సొంత నిధులతో 2023 మార్చి 27వ తేదీన శంకుస్థాపన చేశారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అప్పటి సమావేశంలో అధికారులను ఆదేశించారు. దీంతో రోడ్డు సమస్య తొలగుతుందని ప్రజలు సంతోషిం చారు. అయినప్పటికీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులతో పనులు ప్రారంభించినా నేటి వరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాలేదు. ముందు ఉన్నదానికన్నా పూర్తి అధ్వాన స్థితికి రోడ్డు చేరుకుంది. అడుగడుగునా గుంతలు ఉండటం, రోడ్డు నిర్మాణం కోసం వేసిన కంకర, మట్టి పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రయాణికులు నరకయా తన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా వర్షాలకు నిండిన నీళ్లతో ఎక్కడ ఏ గుంత ఉందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. కాగా ఈ రోడ్డుపై ప్రయా ణించాలంటే ప్రయాణికులు గజగజ వణకాల్సిన పరిస్థితి నెలకొంటుంది. మండలంలో అధిక సంఖ్య లో రైతులు, వ్యవసాయ భూములు ఈ దారిలోనే ఎక్కువ ఉండడంతో నిత్యం అధికసంఖ్యలో ప్రయా ణిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో భారీ స్థాయిలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ పరిస్థితిని స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా పరిష్కారం చూపడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడే హక్కు

## కాంగ్రెస్ నేతలకు లేదు : బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే వొడి తల సతీష్‌కుమార్ గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్ అన్నారు. మంగళవారం పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తే ఇచ్చిన హామీలు అమలు చేయ కుండా పదేళ్లలో ఆయన ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి మరిచి మతి లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సతీష్‌కుమార్‌ను ఏం చేశావు అనే ముందు పదేళ్ల కింద హుస్నాబాద్ అభివృద్ధి ఎలా ఉండేదో గుర్తు తెచ్చు కోవాలన్నారు. ఇచ్చిన హామీలు అమలుచేయమంటే ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని విమర్శించారు. ఆరోపనలకు ప్రత్యారోపనలు మాని అభివృద్ధి, నియోకవర్గ సమస్యలపై దృష్టిసాదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ అధికారప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు సూరంపల్లి పర్శరాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతి రెడ్డి, కౌన్సిలర్ బొజ్జ హరీష్, నాయకులు కందుకూరి సతీష్ పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే వాసవీ క్లబ్ లక్ష్యం

ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 22,ప్రభాతవార్త :** పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా వాసవీ క్లబ్స్ ముందుకు సాగాలని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపా ధ్యక్షులు గంప శ్రీనివాస్ అన్నారు. వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ సహకారం తో మంగళవారం పేద మహిళ జ్యోతికి ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్ పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్స్ ఆధ్వర్యంలో ఎంతో మంది పేదలకు ఉపాధి నిమిత్తం ఆదుకోవడం జరుగుతుందని భవి ష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి రత్నాకర్, రీజన్ చైర్మన్ మాంకాల శ్రీని వాస్, జోన్ చైర్మన్లు చింత రాజేంద్రప్రసాద్, తోడుపునూరి కృష్ణవేణి, అర్వపల్లి హరికిరణ్, శివ సంతోష్,రవి, కాసనగొట్టు శ్రవణ్, స్వరూప పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**కొండపాక, అక్టోబరు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన యామ నవీన్‌కు రూ॥ 25 వేలు, వి.కనకయ్యకు రూ॥60 వేలు, జి.కృష్ణకు రూ॥ 45వేల, కె.సునీతకు రూ॥ 19వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు మంగళవారం అందించారు. కార్యక్రమంలో సింగాటం రాములు, మంతెన యాదగిరి, మంతెన నాగరాజు, బైరోజు నర్సింహాచారి, పోయిల శ్రీనివాస్, రేపాక స్వామి, చెన్న రమేష్, మెడిపల్లి ఎల్లయ్య, పర్వతోజు సుధాకర్ పాల్గొన్నారు. మాజీ సిఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, అనంతుల ప్రశాంత్ సహాయంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ఉద్యోగులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):** రాఖీపౌర్ణమి, దసరా పండుగ సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు సమిష్టిగా కష్ట పడి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చినందుకుగానూ ప్రోత్సాహకంగా ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు మంగళవారం డిపో మేనేజర్ పావన్ ఉద్యోగులకు స్టీల్ వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పావన్ మాట్లాడుతూ సమిష్టికృషితో ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించి రాష్ట్రంలోనే అత్యధిక ఓఆర్ సాధించి మొదటి స్థానంలో నిలిపినందుకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు రాష్ట్రంలోనే ఆదర్శ వంతమైన డిపోగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎం(టి) బాబునాయక్, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేతకిని దర్శించుకున్న డిప్యూటీ కమిషనర్

**ఝరాసంగం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి దక్షిణకాశీగా భక్తులతో నిత్య పూజలందుకుం టున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని మంగళవారం ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్, జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహి బిషన్ అధికారి ఎస్ నవీన్ చంద్రా, జహీరాబాద్ అధికారి టి శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న అధికారులను అర్చకుల ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ రికార్డు అసిస్టెంట్ వీరన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**మర్కుక్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):**

ద్విచక్ర వాహనంపై వెళ్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.ఎస్ఐ దామోదర్, కుటుంబసభ్యులు కథనం ప్రకారం... మర్కుక్‌కు చెందిన అచ్చంగారి అశోక్(38) సోమవారం కుకునూర్‌పల్లి మండలం రాయవరం గ్రామంలోని బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి రాత్రి 8.30గంటల సమయంలో మర్కుక్‌కు బయలు దేరాడు. మార్గమధ్యలో అంగడికిష్టాపూర్ గ్రామ సమీపంలోకి చేరుకోగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు.

## నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని రోడ్లు, వంతెనల నిర్మాణాలకు పంచాయతీరాజ్ సిఆర్ఆర్ గ్రాంట్స్ నుండి రూ 11కోట్ల 49 లక్షల భారీ నిధులు మంగళవారం మంజూరయ్యాయి. రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంజూరైన నిధులలో కోహెడ నుండి తంగళ్లపల్లి వయా కూరెళ్ల వరకు 1.10కిలో మీటర్లకు రూ 1కోటి 55లక్షలు, తంగళ్లపల్లి నుండి శ్రీరాములపల్లి వయా సోమారంపల్లి వరకు రూ1 కోటి 50లక్షలు, హుస్నాబాద్ మండలంలోని పందిల్ల నుండి పొట్లపల్లి వరకు సింగిల్ రోడ్ 5.50 కిలోమీటర్లకు 3కోట్ల95 లక్షలు, అక్కన్నపేట మండలంలోని సంజీవయ్య కాలనీలో ఆర్ అండ్ బిరోడ్డు 1.25 కిలోమీటర్లకు 1కోటి 40లక్షలు, చౌటపల్లి మీదుగా మల్లంపల్లికి 1కోటి,అక్కన్నపేట జడ్పి రోడ్డు నుండి పరికిబండ వరకు 60లక్షలు,తోటపల్లి నుండి పుసవర్లపల్లి మధ్య వంతెన నిర్మాణం కొరకు 1కోటి 49లక్షలు మంజూరైనట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిధులు మంజూరు చేసేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ మంత్రి సీతక్కలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ మొగుడంపల్లి మండల అధ్యక్షుడిగా సంజీవరెడ్డి

**జహీరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడం పల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులుగా సంజీవరెడ్డిని నియమించినట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంజీవరెడ్డికి ఎమ్మెల్యే నియామక ప్రతంను అందచేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా నియామకం అయిన సంజీవరెడ్డిని ఎమ్మెల్యే మాణిక్‌రావు, నియోజకవర్గ నాయకులు శాలువాతో సత్కరించారు

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CUM V ADDL. METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI
O.S.NO. 742 OF 2024

Between:
Smt. Morigala Renuka, & another ...Plaintiffs
And
The MRO Medipally & All Concerned ...Defendants

NOTICE

To,
All Concerned
The general public are hereby informed that the above SUIT is filed to declare the plaintiffs as legal heirs of the deceased Morigala Balaraju Goud and the same is posted to 14-11-2024 for objections if any by anybody he/she may appear at 10-30 a.m. before the Hon'ble court either in person or through advocate failing which the case will be decided in your absence.

Sd/- D.PREM KUMAR
Advocates for Plaintiff
H.No.12-11-226, Warasiguda, Secunderabad-61.
Cell : 9848294276

## ఊరుపేరు మార్చాలని గ్రామస్తులు కలెక్టర్‌కు వినతి



వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు, శేరిరాంరెడ్డి.

**దోమ, అక్టోబరు, 22 ప్రభాతవార్త:** మండలంలోని దొంగయెన్కెపల్లి గ్రామాన్ని సంజీవనగర్‌గా పేరు మార్చాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు శేరిరాంరెడ్డి, గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై గ్రామస్తులతో కలిసి వికారాబాద్‌జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు వినతి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని గత కొంత కాలంగా సంజీవనగర్‌గా మార్చాలని విన్నవించినఅధికారికంగా ఇంతవరకు పేరు మార్చలేదని తెలిపారు. గతంలో గ్రామానికి అధికారులు వచ్చి గ్రామ పూర్వపరాలు తెలుసుకోని వెళ్ళారని అన్నారు. గ్రామములో పురాతనంగా ఉన్న సంజీవఆంజనేయస్వామి దేవాలయము ఉన్నదని ఈ దేవాలయ మునకు దేవాలయ భూములు కూడాఉన్నాయని తెలిపారు. దేవాల యమునకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున వచ్చి దైవ దర్శనం చేసుకుంటారని అన్నారు. దొంగయెన్కెపల్లి గ్రామాన్ని సంజీవ ఆంజనేయస్వామి పేరుతో సంజీవనగర్‌గా పేరు మార్చితే చాలా బాగుంటుందని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులుచేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి లెటర్ ప్యాడ్‌తో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

## రైతునేస్తం పథకం ద్వారా రైతులకు రుణాలు

**తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరేందర్**



వ్యవసాయ రుణాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు

**కోట్‌పల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త;** రైతులకు వ్యవసాయ భూమిపై రైతు నేస్తం పథకం ద్వారా రూ, 15 లక్షలు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరేందర్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో రైతులకు రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ గ్రామీణ బ్యాంకుఖాతా దారులకు అధునిక సమాజంలో మానవ మనుగడ వేగంగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో అనుకోకుండా జరుగుతున్న ప్రమా దాల నుండి కాపాడుకోవడానికి ప్రమాద భీమా తప్పనిసరిగా చేసుకుంటే కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు బ్యాంకులో బంగారు అభ రణాలపై సత్వర రుణ సదుపాయాలు ఉన్నాయన్నారు బ్యాంకులో బంగా రు అభరణలపై రుణం తీసుకుంటే 88, పైసలు వడ్డీ మరియు బ్యాంకు భద్రత, సులభమైన పద్ధతిలో తిరిగి రుణం చెల్లింపు చేయడం జరుగు తుందన్నారు. అదే విధంగా గృహరుణం సిబిల్‌స్కోర్ ఆధారంగా అతి తక్కువ వడ్డీతో 8.50లతో రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతుల కు పశువులు పెంపకం పాడి, అదే విధంగా పౌల్ట్రీ, లకు అన్ని రకాల వ్యవ సాయ రుణాలు ఇస్తున్నామన్నారు. కేంద్ర పభుత్వ అటల్ పెన్షన్ యోజన పెన్షన్ పథకం సంవత్సరానికి రూ, 1456, లతో రూ, 22 లక్షల ప్రమాద భీమా, రూ, 2లక్షల జీవితభీమా ఉన్నాదన్నారు. ప్రధానమంత్రి ఇన్సు రెన్స్ స్కీమ్‌లు పీఎంఎస్‌బివై, పీఎంజెజెబివై ఉన్నాదని రైతులు స్వదినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో తెలం గాణ గ్రామీణ బ్యాంకు హబ్ మేనేజర్ రవికుమార్, బ్యాంకు సిబ్బంది వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు సురేష్, కారబార్ అశోక్, పాల్గొన్నారు,

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి



పారిశుద్ధ్యం పనులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి విజేందర్

**ధారూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త;** గ్రామాలల్లో పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది శ్రద్ధపెట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని డిప్యూటి తహశీల్దార్ గ్రామ ప్రత్యేకాధికారి విజేందర్ అన్నారు. మంగళవారంనాడు అంతారం, మోమిన్‌కలాన్, మోమిన్‌ఖుర్ధు, రాజాపూర్, గ్రామాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు మిడ్‌డేమిల్స్, గురించి విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు. మోమిన్‌కలాన్ గ్రామంలో పారిశుద్ధ్యంపై సీరియస్ అయ్యారు. గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అయనతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గున్న మల్లేష్ యాదవ్ మృతితో విషాదం

**గున్న భీమయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్**



గున్న మల్లేష్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 22)** : ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత గున్న భీమయ్య యాదవ్ పెద్దకుమారుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గున్న మల్లేష్ యాదవ్ ఆకస్మిక మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తీవ్రఅనారోగ్యంతో గున్న మల్లేష్ యాదవ్ మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ ఎలికట్ట గ్రామానికి చేరుకొని మృతదేహం వద్ద నివాళులర్పించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలంలు మల్లేష్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా టీయూడబ్ల్యుజే రాష్ట్ర సహాయ కార్యదర్శి, జర్నలిస్టు కేపీ, సీనియర్ జర్నలిస్టులు రాఘవేందర్‌గౌడ్, శ్రీశైలం, తదితరులు మల్లేష్ యాదవ్ మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్ రెడ్డి, జానంపేట అంజయ్య తదితరులు మృతుడు మల్లేష్ యాదవ్ తండ్రి గున్న భీమయ్య యాదవ్‌ను పరామర్శించారు.

# నందిగామ ప్రజలకు ధన్యవాదాలు

**-షాద్‌నగర్ ఏఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి**

**నందిగామ అక్టోబరు22, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంతో పాటు అంతిరెడ్డిగూడ, నందిగామ గ్రామ దేవతల ప్రతిష్టాపన పూజలకు, కోట మైసమ్మ, కొర్రి మైసమ్మ బోనాల వేడుకలకు సహకరించిన వారందరికీ షాద్ నగర్ ఎఎంసి మాజీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. లోక కళ్యాణం కోసం జరిపిన గ్రామదేవతల శుభకార్యాలకు చేదో డు, వాదోడుగా ఉన్న గ్రామస్తులకు, అన్ని పార్టీల మాజీ ప్రజాప్రతినిధుల కు, పంచాయతీ రాజ్, పోలీసు, రెవెన్యూ, అన్ని శాఖల అధికారులు, కార్మికు ల, కర్షకులకు, యువజన సంఘాలు, పారిశ్రామికవేత్తలకు ఆయన ధన్యవా దాలు తెలిపారు. సకల దేవతల ఆశీస్సులతో సర్వ కార్యములలో విజయం సి ద్ధించాలని, గ్రామ దేవతల ఆశీర్వాదంతో నందిగామ మరింత పురోగతి సాధిం చేలా అమ్మవారి ఆశీస్సులు సర్వకాలం సర్వదా ఉంటాయని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులుగా ముత్యప్ప

**కొడంగల్, అక్టోబర్ 22ప్రభాతవార్త**

అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులుగా ముత్యప్ప ఏకగ్రీవంగా ఎన్నికై య్యారు. మంగళవారం పరిగిలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులుగా ముత్యప్పను ఎన్నుకున్నారు. గతంలో అధ్యక్షులుగా కొనసాగిన టి.వెంకటయ్య మృతి చెందడంతో జిల్లాలోని వివిధ మండలాలలోని ప్రాథమిక సభ్యులు, సీనియర్ సభ్యులు నూతన జిల్లా అధ్యక్షుడిగా ముత్యప్పను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాపాడాలని, ఆయన చూపిన బాటలో అందరూ నడవాలని, నేటి సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపైన జరుగుతున్న అనాయ యాలను ఎదురించాలని, అంబేద్కర్ వాదులు అందరూ ఐక్యమత్యంతో సామాజిక, స్పృహతో పనిచేయాలని, అంబేద్కర్ ఊహించిన సమ సమాజం కోసం తోడ్పడాలని కోరారు.

## నిరుపేదలకు సన్‌రైజ్ ట్రస్ట్ ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** పేదలను ఆదుకోవడంలో తమ ట్రస్ట్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై.సుందర్‌రావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదానికి గురైన నిరుపే దలకు మంగళవారం ఆర్థికసాయం అందించారు. వరంగల్ జిల్లా మర్రిపెడ గ్రామానికి చెందిన వెంకన్న, నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఇరువురు వెల్డింగ్ పనులు చేస్తుంటారు. ఈనెల 14న పనులు ముగింపుకొని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. చికిత్స పొందుటకు ఆర్థిక ఇబ్బందులు రావడంతో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20,000లు అందజేశారు. నిరుపేద మహిళ అంతటి లలిత గత కొంతకాలంగా హృదయ, కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమె భర్త మెదడు సంబంధిత వ్యాధి వల్ల ఆపరే షన్ జరగడంతో మతిస్థితిమితం కోల్పోయారు. ఆమెకు ఒక కుమారుడు ఉండగా పుట్టుకతోనే వికలాంగుడు కాగా ఆమె ఆర్థిక సమస్యలతో ఇబ్బందు లు ఎదుర్కొంటుండగా ట్రస్ట్ సభ్యులు శరబంధ ద్వారా సాయం కోరడంతో కార్యవర్గ సమావేశ నిర్ణయం మేరకు మంగళవారం ఆమె తమ్మునికి రూ.20,000ల చెక్కును ఆర్థికసాయంగా అందించారు. ఈకార్యక్రమంలో సన్‌రైజ్ ట్రస్ట్ సభ్యులు సోమయ్య, ఐలయ్య, వీరారెడ్డి, లింగస్వామి, బంగారుబాబు, టి.కృష్ణ, శరబంధ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మారం లక్ష్మారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆయన నియామకపు ఉత్తర్వు లు జారీ చేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన మారం లక్ష్మారెడ్డి తెలంగాణ ఉద్యమంలో స్థానికంగా కీలకంగా పని చేశారని, జేఏసీ కన్వీనర్‌గా ముందు ండి ఉద్యమాన్ని నడిపించారని పేర్కొంటూ ఆయనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినం దుకు లక్ష్మారెడ్డి అధ్యక్షులు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యాట గీతనర్సింహ్మా ఖరారు?

**-నాలుగు మండలాల నుండి 12 మందితో జాబితా తయారు**

**-కసరత్తు పూర్తి చేసిన ఎమ్మెల్యే, ఆమోదం కొరకు మంత్రి ముందుకు**





వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఇన్‌సెట్‌లో యాట గీత నర్సింహ్మా

**ఆమనగల్లు, అక్టోబర్22, ప్రభాతవార్త:** ఆమనగల్లు మార్కెట్ కమిటీ పాలకవర్గం తుది జాబితా దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. చైర్మన్ పదవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా సతీమణి యాట గీత, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డిల పేర్లను ఖరారు చేసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి వ్యవసాయశాఖ మంత్రికి పంపించగా, ఆశాఖ కూడా ఆమోదం పొందినట్లు తెలుస్తుంది. అక్కడి నుండి తెలంగాణ మార్కెటింగ్‌శాఖకు ఫైలు చేరగా, మార్కెటింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల పూర్తి వివరాల సేకరణ మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. సభ్యులను ఒక్కకొక్కరిగా రప్పి ంచుకుని వారియొక్క వ్యవసాయ భూమి వివరాలు, ఆధార్‌కార్డు వంటి పలు పత్రాలను తెప్పించుకుంటునే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిసింది. దీపా వళి పండుగ తరువాత అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుంది. కాగా ఆమనగల్లు వ్యవసాయమార్కెట్ కమిటీలో చైర్మ న్, వైస్ చైర్మన్‌తోపాటు 10 మంది పేర్లను సభ్యులుగా చేర్చారు. ఈమేరకు ఆమ నగల్లు మండలం నుండి ఇద్దరు. కడ్తాల మండలం నుండి ఒకరు, తల కొండ పల్లి మండలం నుండి ముగ్గురు, మాడ్గుల మండలం నుండి నలుగు రికి కమిటీలో చోటు కల్పించినట్లు తెలుస్తుంది. కడ్తాల మండలానికి చైర్మన్, వైస్ చైర్మన్‌తోపాటు మరొకరికి సభ్యునిగా అవకాశం కల్పించారు.
విశ్వసనీయ వర్గా ల సమాచారం మేరకు ఖరారైన జాబితా ఇలా ఉంది. చైర్మన్‌గా యాట గీత నర్సింహ్మా (కడ్తాల), వైస్ చైర్మన్‌గా గూడూరు భాస్కర్‌రెడ్డి (కడ్తాల), సభ్య లుగా వి.నరేశ్‌నాయక్ (కడ్తాల), తాళ్ళ రవిందర్(ఆమనగల్లు) వస్పుల శ్రీశైలం (ఆమనగల్లు) ఎండి అజీమ్(తలకొండపల్లి) వెంకట్‌రెడ్డి (తలకొండపల్లి) వడ్డేపల్లి అంజయ్య (తలకొండపల్లి) ఉడుతల యాదయ్య(మాడ్గుల), సంపత్ (మాడ్గుల) పల్లె జంగయ్యగౌడ్ (మాడ్గుల) జెలా రమేశ్‌గౌడ్(మాడ్గుల)తో పాలకవర్గం జాబితాను తయారుచేసినట్లు తెలుస్తుంది. మంత్రి ఆమోదంతో అందిన జాబితాలోని సభ్యులపై తెలంగాణ మార్కెటింగ్‌శాఖ అర్హతపై వివరాల సేకరణ కూడా మొదలుపెట్టినట్లు తెలుస్తుంది.

# సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోండి

**-చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త**

**ఆమనగల్లు, అక్టోబరు22, ప్రభాతవార్త:** రైతన్నల అభివృద్ది కోసం పీఏసీఎస్‌లు అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, ధాన్యం మద్దతు ధరలు వంటి వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మంగళవారం సింగిల్ విండోకార్యాలయంలో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అధ్యక్షతన పాలకవర్గం సభ్యులతో సాధారణ సమావేశం జరిగింది. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. వచ్చేనవంబర్ మొదటివారంలో పీఏసీఎస్ ఆధ్వర్య ంలో వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు చైర్మన్ తెలిపారు.
కొనుగోలు కేంద్రాల వద్ద రూ. 2330 మద్దతు ధర, సన్నరకం వరి ధాన్యంకు రూ.500 బోనస్ ఉంటుందని ఆయన వివరించారు. ఉమ్మడి పీఏసీఎస్ పరిధిలోని కడ్తాల, ఆమనగల్లు మండల కేంద్రాల్లో వేరువేరుగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా పీఏసీఎస్ ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలు, ట్రాక్టర్, జేసీబీ, వ్యవసాయా భివృద్ది సంబంధించిన దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నట్లు గంప వెంకటేశ్ వివరించారు. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఏదైన అనుమానాలు ఉంటే కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మాడుగుల సింగిల్ విండో చైర్మన్ తిరుమల్‌రెడ్డి, ఆమనగల్లు వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టరు జోగు వీరయ్య, బెల్లి వెంకటయ్య, డీసీసీబీ మేనేజర్ గోపాల్, సీఈఓ దేవేందర్, సిబ్బంది పద్మాకర్‌రెడ్డి, అల్లాజీ ఉన్నారు.



పీఏసీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్‌గంప వెంకటేశ్‌గుప్త

## అహ్మద్‌గూడలో స్మశాన వాటిక స్థలం కబ్జా

**కీసర, అక్టోబరు22, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అహ్మద్‌గూడ గ్రామంలో స్మశాన వాటిక స్థలం కబ్జా జరిగిందని మున్సిపల్ కౌన్సిలర్లు కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, నానునాయక్‌లు మంగళవారం తహశీల్దార్ అశోక్‌కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబరు 1,2,88లో సుమారు 14 గుంటల స్మశాన వాటిక స్థలాన్ని మోడీ కన్‌స్ట్రక్షన్ యజమానులు కబ్జా చేశారన్నారు. మోడీ కన్‌స్ట్రక్షన్ ప్రక్కనే ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి ముఖద్వారం నిర్మించారన్నారు.. ఇప్పుడు మరల అక్రమంగా ప్రవేశం చేసి ఇంకోక ముఖద్వారం నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో మొదటి ద్వారం నిర్మాణం చేపట్టినప్పుడు అప్పటి తహశీల్దార్ రవీందర్‌రెడ్డి పర్యవేక్షించి అధికారులు అట్టి అక్రమ ముఖద్వారాన్ని కూల్చివేయడం జరిగిందన్నారు. కానీ ఆ ముఖ ద్వారాన్ని మరల నిర్మించారన్నారు. పర్యవేక్షణ లేక పోవడంతో ఇంకొక ముఖ ద్వారాన్ని నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురి కాకుండా కాపాడాలని తహశీల్దార్‌ని కోరారు.

## ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్‌బోధనను ఆచరణలో పెట్టాలి



పాఠశాలను పరిశీలిస్తున్న విద్యాశాఖ చైర్మేన్ ఆకునూరిమురళి

**కొడంగల్, ప్రతిభావార్త, అక్టోబరు 22** :తెలంగాణా రాష్ట్రంలో ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ భోధనను ఆచరణలో పెట్టాలని రాష్ట్రవిద్యాశాఖ చైర్మేన్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం ఆయన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఇంగ్లీష్ భోదనకు సంభందించి సంభందిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికలు, జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, జీసీపీఎస్ పాఠశాలతో పాటు బాలుర, బాలికల వసతి గృహాలను విద్యాశాఖ సభ్యులు పీఎస్ విశ్వేశ్వర్‌రావు, సీహెచ్ వెంకటేష్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ భోధనను ఆచరణలో పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని సంభందిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని కడా కార్యలయంలో కలెక్టర్ సమక్షంలో విద్యా వ్యవస్థలో పూర్వ ప్రాథమిక, ఉన్నత విద్యపై విద్యాశాఖ అధికారులతో చర్చించారు. అలాగే పాఠశాలల అభివృద్ధిపై మాట్లాడారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, కడా అధికారి వెంకట్‌రెడ్డి, సంభందిత అధికారులు, ఎన్‌జిఒలు పాల్గొన్నారు.

## అన్నోజిగూడ రోడ్డు అభివృద్ధి పనుల పరిశీలించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ బీటీ రోడ్డు పనులను చైర్మన్ బి. కొండల్ రెడ్డిమంగళవారం పరి శీలించారు. దాదాపు 30 లక్షల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుపనులను చైర్మన్ పరిశీలించారు. కాలనీలు కొత్తగా ఏర్పాటు కావడం వాహ నాల సంఖ్య అంతకంతకు పెరుగు తుండటంతో రోడ్డు వెడల్పుతో పాటు రోడ్డు ఆధునీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు స్థానిక నాయకులు కొమ్మల ప్రశాంత్, వినోద్ రెడ్డి, అక్షయ్, సుబాశ్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

## ప్రాంతాల మధ్య విద్వేషాలు వద్దు

**పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కనినరసింహులు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 22)** : ప్రాంతాల మధ్య విభేదాలు, వైషమ్యాలు సృష్టించడం మంచిది కాదని, తిరుమల తిరుపతి దేవస్థానం పరి పాలనా విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని వివాదంలోకి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుథ్‌రెడ్డి లాగడం సమంజసంకాదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. మంగళవారం సీఎంరేవంత్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు లేఖను పంపించారు. ఈ సందర్భంగా దాని ప్రతిని స్థానిక మీడియాకు విడు దల చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి దర్శనం, వస తుల విషయంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలఅంశంలో జడ్చర్లఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డి మాట్లాడిన తీరు ఆక్షే పణీయమని పేర్కొన్నారు. టీటీడీ స్వయం ప్రతిపత్తి గల సంస్థ అని, పరిపాలనఅంశాలను టీటీ డీబోర్డు చూసుకుంటుందని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డిపై రెండు కళ్ల సిద్ధాంతం పై మాట్లాడడం సబబు కాద న్నారు. అనిరుథ్ రెడ్డి స్థాయికి మించి చంద్ర బాబుపై మాట్లాడడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆయనకు హితవు పలకాలని లేఖ ద్వారా కోరారు. తెలంగాణలో ఆంధ్ర వ్యాపారాలు, ఇతర విషయాల అంశంలో ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డి ధోరణి హెచ్చరిక భయపెట్టే విధంగా ఉన్నాయని, వీటి వల్ల ప్రాంతాల మధ్య వైశ మ్యాలు ఏర్పడతాయన్నారు. ఘర్షణకు తావులేకుండా ఇరు ప్రాంతాల ప్రజల మనో భావాలు దెబ్బ తినకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని లేఖలో సూచించారు. తాను కూడా టీటీడీ బోర్డు సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని, అదేవిధంగా ప్రస్తుత ఎమ్మె ల్యే అనిరుథ్ రెడ్డి గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలుగుదేశం సాంకేతిక విభాగంలో పనిచేశారన్న విషయాన్ని మర్చిపోకూడదని బక్కని హితవు పలికారు.

## ఘనంగా ప్రారంభమైన తిరుమలనాథస్వామి వారి ఉత్సవాలు

**పూడూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని పెద్దఉమ్మెంతాల్ గ్రామంలోవెలసిన శ్రీతిరుమలనాథస్వామివారి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు శ్రీస్వామివారిధ్వజారోహణం, పుణ్యావచనము, రాత్రి 11 గంట లకు ఎదుర్కోళ్లు ఉత్సవాలు జరిగాయి. 23వతేదీ బుధవారం రోజున గీతాయజ్ఞం, సాయంత్రం5గంటలనుండి శ్రీరాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలపై సాహిత్య అవగాహనసదస్సు, అదే రోజు 24వ తేదీ గురువారం తెల్లవారు ఝామున 4గంటలకు శ్రీ స్వామివారి రథోత్సవము కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 25వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీ స్వామి వారి పూలవసంతోత్సవం, అదేరోజు మహాదర్బార్, రాత్రి 11గంటలకు స్వామివారి రాజోపచార ఏకాంతసేవ(మానసపూజా) కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఇట్టి కార్యక్రమాల సమయానుకూలతను బట్టి ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీ లకు శ్రీరాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించేందుకు అవకాశం ఉందన్నారు. ఇట్టిఉత్సవాలకు వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, సంగారెడ్డి తదితర జిల్లాలనుండి భక్తులు భారీఎత్తున హాజరై కార్యక్రమాను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన సిపి



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు

**కీసర, అక్టోబరు22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చీర్యాల గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 1 పరీక్షా కేంద్రాన్ని మంగళవారం రాచకొండ కమీషనర్ సుదీర్‌బాబు పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ కమీషనర్ సుదీర్‌బాబు సిఐ వెంకటయ్యను అభినందించారు. పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్‌అమలు చేశారు. రెండవ రోజు పేపర్‌కి 936 మంది అభ్యర్థులకు 488 మంది హాజరు కాగా 448 మంది గైర్హాజరు అయ్యారు.

## ప్రతి ఒక్కరూ గంగా జలాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గంగాజలాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్న జిల్లా బిజెపియువమోర్చ ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి

**కీసర, అక్టోబరు22, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ గంగా జలాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బిజెపి యువమోర్చ ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి కోరారు. మంగళవారంకీసరలోని తపాలా కార్యా లయంలో సుమారు 2వేల కిలో మీటర్ల దూరంలో ఉన్న గంగా నది జన్మస్థలం అయిన గంగోత్రి నుండి సేకరించిన గంగా జలం బాటిల్స్‌ను స్వచ్ఛదంగా ప్రతి ఒక్కరికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ గంగా జలాన్ని పూజా, అభిషేకంకొరకు ఉపయోగించుకోవాలని సూచించారు.

## షాద్‌నగర్ గౌడన్నల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**ఘాన్సి మియాగూడ రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 22)** :షాద్‌నగర్ నియోజకవర్గ గౌడన్నలు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఘాన్సి మియాగూడ రేణుకఎల్లమ్మకు గౌడన్నలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారిఆశీస్సులు అందరిపై ఉండాలని, అందరు సుఖ సంతోషాలతో వెలుగొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, గుండుమల్ల శ్రీనివాస్ గౌడ్, పోలేపల్లి మల్లేష్ గౌడ్, పరిగి శేఖర్ గౌడ్, నీల రవీందర్ గౌడ్, జి.శ్రీశైలం గౌడ్, కొమ్మగంటి జగన్ గౌడ్, లంకాల రామన్ గౌడ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం బ్యాంకు లింకేజి పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఎం నర్సింహా

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు22, (ప్రభాతవార్త):** బ్యాంకులలో రుణాలు తీసుకున్న మహిళాసంఘాల సభ్యులు వంద శాతం రుణాలు చెల్లించాలని ఏపిఎం నర్సింహా అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న వీఓఏలు గ్రామం లోని మహిళాసంఘం సభ్యుల వద్ద నుంచి బ్యాంకులకు రావాల్సిన అప్పు డబ్బులను సకాలంలో చెల్లించే విదంగ చూడాలని అన్నారు. లక్‌పతి దిది, లోకోయాప్, మహిళ శక్తి, సెర్ప్ అన్ని కార్యక్రమాలు నెల చివరి వరకు పూర్తి చేయాలని అన్నారు. ఆయా గ్రామాలకు ఇచ్చిన టార్గెట్‌లను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ సంఘం అధ్యక్షురాలు మంజుల, సిసిలు రమేష్, దేవయ్య, స్వర్ణలతు ఉన్నారు.

## ప్రతినిధులు ప్రతిభచాటిన విద్యార్థికి సన్మానం

**ఆమనగల్లు, అక్టోబర్22, ప్రభాత వార్త:** నీట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చాటి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి స్థానిక నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్య ంలో ఘన సన్మానం లభించింది. పట్టణానికి చెందిన వీరమల్ల ఊర్మిళ రాధాకృష్ణమూర్తి దంపతుల చిన్న కుమారుడు వీరమల్ల సాయినాథ్ నీట్ పరీక్షలో 579 (జాతీయ స్థాయిలో 101566, రాష్ట్రస్థాయి 1345 ర్యాంకు) మార్కులు సాధించి ప్రతిభ చాటారు. దీంతో వరంగల్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ కేటగిరిలో సీటు సాధించారు. దీంతో ఆమనగల్లు నాయిబ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కానుగుల దశరథం, మండల గౌరవ అధ్యక్షులు పెరికేటి యాదయ్య, మండల అధ్యక్షుడు కానుగుల గణేశ్, పట్టణ అధ్యక్షుడు దేవరకొండ రమేశ్, జంపుల యాదగిరి, గుద్దేటి బాలు, జాజాల రాంచంద్రయ్య, కానుగుల రాజు, జంపుల సురేశ్, జాజాల అడివయ్య పాల్గొన్నారు.



సాయినాథ్‌ను సన్మానిస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు విద్యార్థికి సన్మానం